CPI
కరీంనగర్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం

మతతత్వ పార్టీ బీజేపీని ఓడించాలి

- కమ్యూనిస్టులంతా సిద్ధం కావాలి
- సీపీఐ, సీపీఎం నేతల పిలుపు

- వివరాలు 4లో..

కరీంనగర్‌ను విద్యాహబ్‌గా మారుస్తా

- పార్లమెంటులో ప్రశ్నించే గొంతునవుతా
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్

- వివరాలు 5లో..

TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 07

తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | మంగళవారం 16 ఏప్రిల్ 2024 | పేజీలు 5

పెద్దపల్లిలో.. చల్లారని చిచ్చు

2

వంశీ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న మాదిగలు

కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వొద్దని జేపీసీ తీర్మానం

ఇప్పటికే ఢిల్లీలో ఆందోళనలు పరేషాన్‌లో వివేక్ ఫ్యామిలీ..

పునరాలోచనలో అధిష్టానం..?

(తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి)

పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచనలో పడిందా..? వరుసగా జరుగుతున్న పరిణామాలు ఆ వైపుగా దారితీస్తున్నాయా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. ముందు నుంచీ ఆ నియోజకవర్గంలో మాదిగలు ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్నారు. పెద్దపల్లి సీటును మాదిగలకు కేటాయించాలంటూ డిమాండ్ చేస్తూ వస్తున్నారు. వంశీని తప్పించాలంటూ ఢిల్లీ స్థాయిలో ఆందోళనలు సైతం నిర్వహించారు. అందులోభాగంగా ఆదివారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. పెద్దపల్లి మాదిగల జేపీసీ అధ్యక్షుడు అక్కపాక సంపత్ మంథనిలో ప్రెస్‌మీట్ పెట్టి.. పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీని ఓడించాలంటూ పిలుపునిచ్చారు. దాంతో మరింత గందరగోళ పరిస్థితి నెలకొంది. స్వతంత్రం వచ్చిన నాటి నుంచి పెద్దపల్లిని గడ్డం ఫ్యామిలీ మెంబర్సే పరిపాలిస్తూ వస్తున్నారని.. వారి వల్ల ఇక్కడి దళితులకు ఒరిగిందేమీ లేదంటూ చెప్పుకొచ్చారు. రాజకీయ ఓనమాలు కూడా తెలియని వంశీకి టికెట్ ఎలా ఇస్తారని నిలదీశారు. డబ్బుతో రాజకీయాలు చేయాలనుకుంటున్న వివేక్ కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దాంతో వివేక్ ఫ్యామిలీ ఒక్కసారిగా గందరగోళానికి గురైంది. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో అటు అధిష్టానం సైతం అభ్యర్థిని మార్చే విషయమై పునరాలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

బెజ్జంకి జాతరకు వేళాయె..

3

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కేంద్రంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు కొనసాగనున్నాయి. సోమవారం గ్రామంలోని గుడిలో ఉన్న ఉత్సవ మూర్తుల విగ్రహాలను గుట్ట మీదకు తీసుకురాగా.. 19న స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నారు. అదేవిధంగా 23న శకట ఉత్సవం, 25న ఉదయం రథోత్సవం, 28న చక్రతీర్థం, 30వ తేదీన స్వామివారి ఉత్సవమూర్తుల విగ్రహాలను గుట్టపై నుండి గ్రామంలోని ఆలయానికి తరలించడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. తెలంగాణలో జరిగే జాతరలలో బెజ్జంకి శ్రీలక్ష్మీ నృసింహస్వామి జాతరకు గొప్ప పేరుంది.

పెద్దపల్లిలో చల్లారని చిచ్చు

వంశీ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న మాదిగలు
కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వొద్దని జేఏసీ తీర్మానం
ఇప్పటికే ఢిల్లీలో ఆందోళనలు
పరేషాన్‌లో వివేక్ ఫ్యామిలీ..
పునరాలోచనలో అధిష్టానం..?

(తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి)

పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచనలో పడిందా..? వరుసగా జరుగుతున్న పరిణామాలు ఆ వైపుగా దారితీస్తున్నాయా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. ముందు నుంచీ ఆ నియోజకవర్గంలో మాదిగలు ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్నారు. పెద్దపల్లి సీటును మాదిగలకు కేటాయించాలంటూ డిమాండ్ చేస్తూ వస్తున్నారు. వంశీని తప్పించాలంటూ ఢిల్లీ స్థాయిలో ఆందోళనలు సైతం నిర్వహించారు. అందులోభాగంగా ఆదివారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. పెద్దపల్లి మాదిగల జేఏసీ అధ్యక్షుడు అక్కపాక సంపత్ మంథనిలో ప్రెస్‌మీట్ పెట్టి.. పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీని ఓడించాలంటూ పిలుపునిచ్చారు. దాంతో మరింత గందరగోళ పరిస్థితి నెలకొంది. స్వతంత్రం వచ్చిన నాటి నుంచి పెద్దపల్లిని గడ్డం ఫ్యామిలీ మెంబర్సే పరిపాలిస్తూ వస్తున్నారని.. వారి వల్ల ఇక్కడి దళితులకు ఒరిగిందేమీ లేదంటూ చెప్పుకొచ్చారు. రాజకీయ ఓనమాలు కూడా తెలియని వంశీకి టికెట్ ఎలా ఇస్తారని నిలదీశారు. డబ్బుతో రాజకీయాలు చేయాలనుకుంటున్న వివేక్ కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దాంతో వివేక్ ఫ్యామిలీ ఒక్కసారిగా గందరగోళానికి గురైంది. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో అటు అధిష్టానం సైతం అభ్యర్థిని మార్చే విషయమై పునరాలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

మాదిగ వర్సెస్ మాల

ముందునుంచి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్‌ను మాల సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించాలంటూ డిమాండ్ వినిపిస్తోంది. కానీ.. కాంగ్రెస్ అధిష్టానం మాత్రం వారి డిమాండ్‌ను పక్కన పెట్టి వివేక్ తనయుడు వంశీకి టికెట్ ప్రకటించింది. దాంతో ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన నాటి నుంచి ఆ నియోజకవర్గంలో నిరసన జ్వాలలు ఎగసి పడుతూనే ఉన్నాయి. వెంటనే వంశీని తప్పించి వేరే వారికి టికెట్ ఇవ్వాలంటూ ఢిల్లీ స్థాయిలో ఆందోళనకు దిగారు. ఏఐసీసీ కార్యాలయం ముందు బైఠాయించారు. కానీ.. అధిష్టానం మాత్రం పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించలేదు. అయితే.. తాజాగా ఆదివారం మాదిగ జేఏసీ లీడర్ ప్రెస్‌మీట్ పెట్టి మాదిగలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయాలంటూ పిలుపునివ్వడంతో ఈ పరిణామం కాస్త ఎటు దారితీస్తుందో తెలియకుండా ఉంది.

ఎమ్మెల్యేలు సైతం వ్యతిరేకించినా..

వంశీకి టికెట్ కేటాయించడాన్ని ఆ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు సైతం ముందు వ్యతిరేకించారు. వెంటనే అభ్యర్థిని మార్చాలంటూ హైకమాండ్‌కు రెక్వెస్టులు సైతం పెట్టారు. ఎవరికి వారుగా పార్టీ పెద్దలను కలుస్తూ తమ వాయిస్‌ను వినిపించారు. కానీ.. తదుపరి అధిష్టానం నుంచి వచ్చిన ఆదేశాలు, పార్టీలోని సీనియర్ నేతల సూచనలతో వారంతా ఒక్కటవ్వాల్సి వచ్చింది. వంశీకి మద్దతు తెలపాలని.. వంశీని గెలిపించుకు రావాలని స్పష్టమైన ఆదేశాలు రావడంతో వారంతా ఇప్పుడు ప్రచారంలో మునిగిపోయారు. అయితే.. వారంతా కూడా అయిష్టంగానే తమ మద్దతు తెలుపుతున్నట్లుగా స్పష్టమవుతోంది. మరోవైపు.. ఇదే నియోజకవర్గం నుంచి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఆయన బలవంతం మీద కూడా తప్పనిసరి పరిస్థితిలో తాము మద్దతు నిస్తామని ప్రకటించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకే ఇంట్లో మూడు టికెట్లు ఇవ్వడంపైనా వారంతా గుస్సాతో ఉన్నట్లు సమాచారం.

నేతకాని ఓటర్లే ఎక్కువ..

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నేతకాని ఓటర్ల సంఖ్యనే ఎక్కువ ఉంది. అయితే.. ఇక్కడ మరో జాతీయ పార్టీ అయిన బీజేపీ నుంచి గోమాస శ్రీనివాస్ ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఆయన నేతకాని సామాజిక వర్గానికి చెందిన నేత. దాంతో వారంతా ఆయనకే మద్దతు తెలిపే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు సైతం వంశీకి పెద్దగా మద్దతు తెలపకపోవచ్చనే అభిప్రాయాలు సైతం ఆ నియోజకవర్గంలో వెల్లడవుతోంది. దీనికితోడు రెండు రోజుల క్రితం శ్రీనివాస్ ప్రెస్‌మీట్ పెట్టి.. వివేక్ ఫ్యామిలీ అసలు దళితులే కాదంటూ పెద్ద బాంబ్ పేల్చారు. ఆయన ప్రెస్‌మీట్ కాస్త పెద్ద సంచలనం అయింది. అవసరమైతే నిరూపించేందుకు తాను సిద్ధమంటూ సవాల్ విసిరారు. ఈ అంశం కాస్త స్థానికంగా పెద్ద చర్చకే దారితీసింది. ఇక.. బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్ పేరు పోటీలో పెద్దగా వినిపించడం లేదు. ఇక్కడ వంశీ, శ్రీనివాస్ మధ్యనే పోటీ నడుస్తున్నట్లుగా తెలుస్తోంది.

అధిష్టానం సహకరించేనా..?

పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి రోజుకో తలనొప్పి తప్పడం లేదు. దాంతో అభ్యర్థిని మార్చాల్సిన పరిస్థితులు ఏమైనా ఏర్పడుతున్నాయా అనేది తెలియకుండా ఉంది. ఒకవేళ అదే జరిగితే మళ్లీ ఎవరికి టికెట్ కేటాయిస్తారు..? ఎవరిని బరిలోకి దింపుతారు..? అనేది సైతం ఆసక్తికరంగా మారింది. ఒకవేళ వంశీనే కొనసాగిస్తే.. ఇక్కడ గెలుపు అవకాశాలు ఏ మేరకు ఉంటాయి..? అటు మాదిగలు, ఇటు నేతకాని వారు ఏ మేరకు సహకరిస్తారు..? అనేది సైతం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఏమాత్రం రాజకీయ అనుభవం లేని వంశీ ఎలా గట్టెక్కుతారు..? ప్రజలు ఆయనను ఎలా రిసీవ్ చేసుకుంటారు..? అనేది కోణంలోనూ దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.

బీజేపీ ఇంటింటి ప్రచారం

తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి: రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి ,బేగంపేట్ , తోటపల్లి, బెజ్జంకి గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని బిజెపి నేతలు ప్రచారం చేశారు. బేగంపేట గ్రామంలోని సద్గురు శ్రీ ఆనందయ్యమటంలో ప్రత్యేక పూజలను కావించారు. దేవకపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న కూలీల వద్దకు వెళ్లి బిజెపి పార్టీ నేతలు ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించినారు. బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి , బుర్ర మల్లేశం గౌడ్, రావుల బాల్రెడ్డి, జంగిటి కమలాకర్ రెడ్డి, గంప రవికుమార్ , బుర్ర క్రాంతి కుమార్, లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సంజయ్ గెలుపును ఎవరూ ఆపలేరు

గడపగడపకూ బీజేపీ ప్రచారంలో శోభ

తెలంగాణ క్యాపిటల్, గంగాధర: గంగాధర మండలం మధుర నగర్‌లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి పనులను కరపత్రం ద్వారా గడప- గడపకు పంపిణీ చేసి సంజయ్ ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అధికార పార్టీకి అభ్యర్థి కరువయ్యారని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీకి కుటుంబ సభ్యులు మాత్రమే పోటీలో ఉన్నారని అన్నారు. తెలంగాణలో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. గత పది సంవత్సరాలలో నరేంద్ర మోడీ గారు తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రచారం చేసి వచ్చే ఎన్నికలలో భారీ మెజార్టీ తో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మరోసారి ఎంపీగా గెలుచుకునే విధంగా కార్యకర్తలు నాయకులు ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్,జిల్లా కోశాధికారి జిల్లా కోశాధికారి వైద రామానుజం,బీజేపీ మండల అధ్యక్షుడు కోల అశోక్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తుమ్ నారాయణ,మండల ఉపాధ్యక్షులు వోడ్నాల రాజు,కార్యదర్శి బైరి ప్రభాకర రెడ్డి,బూత్ అధ్యక్షులు సదాల భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు తూము కరుణాకర్,పెరుక మహేష్,పెరుక శంకర్ హర్షరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ అదనపు బాధ్యులుగా ఆంజనేయులు

తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్: రానున్న లోక్సభ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి విజయమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు నూతి శ్రీకాంత్ గౌడ్ రాష్ట్రంలోని పార్లమెంట్ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పక్షాన సమన్వయకర్తలను నియమించారు. ఇందులో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఓబీసీ సెల్ అదనపు బాధ్యులుగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ ను నియమించారు. వీరు నియోజకవర్గంలో బీసీ ఓటర్లను ఆకర్షించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు జరిగిన మేలును కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఇస్తున్న ప్రాధాన్యతను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా అమలు చేయనున్న హామీలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితో పాటు కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణానికి పాటుపడతానని మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో మరింత సమర్థవంతంగా పనిచేస్తానని ఆంజనేయులు పేర్కొన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com

బెజ్జంకి జాతరకు వేళాయె..

(తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి)

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కేంద్రంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు కొనసాగనున్నాయి. 15న గ్రామంలోని గుడిలో ఉన్న ఉత్సవ మూర్తుల విగ్రహాలను గుట్ట మీదకు తీసుకురాగా.. 19న స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నారు. అదేవిధంగా 23న శకట ఉత్సవం, 25న ఉదయం రథోత్సవం, 28న చక్రతీర్థం, 30వ తేదీన స్వామివారి ఉత్సవమూర్తుల విగ్రహాలను గుట్టపై నుండి గ్రామంలోని ఆలయానికి తరలించడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. తెలంగాణలో జరిగే జాతరలలో బెజ్జంకి శ్రీలక్ష్మీ నృసింహస్వామి జాతరకు గొప్ప పేరుంది. చుట్టూ చక్కగా కనిపించే గ్రామాలు.. ఒకే బండరాయిపై వెలసిన స్వామి వారు.. అపర యాదగిరిగా పేరున్న బెజ్జంకి జాతరకు ఏటా వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు. పేద, ధనిక, కుల మతాలకు అతీతంగా జరిగే ఈ జాతరను బెజ్జంకి కుంభమేళా అని స్థానిక ప్రజలు పేరు సైతం పెట్టుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్లు, ప్రస్తుత సిద్దిపేట జిల్లా కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలో బెజ్జంకి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయం ఉంది. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్ళేదారిలో బెజ్జంకి క్రాసింగ్ అనే బోర్డ్ కనిపిస్తుంది. అక్కడి నుంచి 5 కిలోమీటర్ల దూరం వెళ్లితే బెజ్జంకి మండల కేంద్రంలోకి రావచ్చు. అక్కడి నుంచి ఎడమవైపు బెజ్జంకి గుట్టకు దారి ఉంటుంది. ఒకే రాయితో కూడిన పెద్ద కొండ దర్శనం ఇస్తుంది. ఆలయానికి వెళ్లేందుకు ప్రారంభంలోనే స్వామివారి రథం, ఓ పెద్ద ఏనుగు బొమ్మ దర్శనమిస్తాయి. ఆ పక్కనే ఆలయంపైకి వెళ్లేందుకు మెట్లతో కూడిన మార్గం ఉంటుంది.

ఆలయంలోకి అడుగుపెట్టగానే చిన్నగా స్వామి వారి రూపం దర్శనమిస్తుంది. ఇక్కడి స్తంభాలు రామప్ప స్తంభాలను పోలి ఉంటాయి. వీటిని రామప్పకు చెందిన శిల్పులే చెక్కినట్టు ప్రతీతి. వేయి సంవత్సరాలుగా ఉన్న ఈ ఆలయం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. ఆలయ స్తంభాలపై గోపికల నృత్యాలు, త్రిమూర్తుల విగ్రహాలు, సముద్ర మదన కథ దృశ్యాలు అద్భుతంగా చెక్కారు. ఈ ఆలయాన్ని కాకతీయ రాజులు నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఇక గుట్టపైకి మరింత వెళ్లినట్లయితే 30 అడుగుల ఏక శిలా స్తంభం కనిపిస్తుంది. దీనిని విజయ స్తూపం అంటారు. కానీ భక్తులు మాత్రం దీనిని ఆండాళ్ స్తంభంగా పిలుచుకుంటారు. ఈ స్తంభానికి చీరకట్టి ఒడిబియ్యం పోస్తారు. ముడుపులు కూడా సమర్పించుకుంటారు. అలా చేస్తే కోరిన కోరికలు, సంతాన భాగ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ స్థూపం పక్కనే చిన్నపాటి శివాలయం ఉంది. దీనిని స్థానికులు నక్కల గుడిగా పిలుస్తారు. ఇందులో నంది, శివలింగంతోపాటు వివిధ విగ్రహాలు ఉన్నాయి. గుట్టపైన మరో విశేషం ఏమిటంటే పెద్ద బండ రాయికి బైరవుడి విగ్రహం చెక్క బడి ఉంది. ఇది భక్తులను విశేషంగా ఆకర్శిస్తుంది. ఈ ఆలయానికి క్షేత్రపాలకుడు ఆయనే అని పెద్దలు చెబుతుంటారు. ఆలయం పడమర వైపు వెళ్ళితే పుష్కరిణి ఉంది. ఇందులో స్నానం చేస్తే సర్వపాపలు, రోగాలు నయమవుతాయని భక్తుల విశ్వాసం. జాతర సమయంలో భారీ ఎత్తున ఉన్న ఈ కొండ చుట్టూ శకటోత్సవం, రథోత్సవం జరుగుతుంది. శకటోత్సవంలో మేకపోతుల బండ్లు పాల్గొనటం హైలైట్‌గా నిలుస్తుంది. అలాగే రథోత్సవం రోజు భక్తులు దివిటీలను వెలిగిస్తూ దేవుడికి మొక్కులు సమర్పించుకోవటం సంప్రదాయం. ఆ దివిటీలను చూస్తే ఆకాశం నుంచి చుక్కలు దిగి వచ్చి కొండను ముద్దాడుతున్నట్లు ఉంటుంది.

మతతత్వ బీజేపీని ఓడించేందుకు సిద్ధం కావాలి

కరీంనగర్ అభివృద్ధికి సంజయ్ చేసిందేంటి..?

సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు వెంకటస్వామి, వాసుదేవ రెడ్డి

CPI
భారత కమ్యూనిస్టు పార్టీ

తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్: దేశంలో మతతత్వ బీజేపీని ఓడించేందుకు కమ్యూనిస్టులు సిద్ధం కావాలని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు లేనిపోని హామీలు ఇస్తూ మూడోసారి అధికారం చేపట్టాలని బీజేపీ యత్నిస్తోందని, దీన్ని అడ్డుకోవాలని వారు కోరారు. పది సంవత్సరాలుగా ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని, మతోన్మాదాన్ని మత రాజకీయ పరిపాలన కొనసాగిస్తుందని తీవ్రంగా విమర్శించారు. మతతత్వాన్ని రెచ్చగొట్టి మతం తోటి ఓట్లు వేయించుకోవాలని కుట్రకు బిజెపి పూనుకుందని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటి దేశవ్యాప్తంగా ప్రైవేట్ పరం చేసిన చరిత్ర బీజేపీదేనని ఎద్దేవా చేశారు. దేశంలో రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతాంగాన్ని ప్రాణాలు తీసుకున్న పార్టీ బీజేపీ అని వందల రోజుల పాటు ఢిల్లీ నగరంలో నిరసనలు తెలిపిన రైతులపై తూటాలు పేల్చి వారికి మళ్లీ క్షమాపణ చెప్పిన చరిత్ర బిజెపి ప్రధాని నరేంద్ర మోడీదని వారు ఆరోపించారు. దేశంలో రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ఎంతో ఎన్డీఏ కూటమిని ఓడించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని లౌకికత్వాన్ని రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి చూస్తుందని ఒంటరిగా 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని అటువంటి ఆలోచనలు బిజెపి ఉందన్నారు. కుల వ్యవస్థ మత వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాడు అంబేద్కర్ తీసుకువచ్చినటువంటి చట్టాలను తీసివేయాలని కుట్ర బిజెపి చేస్తుందని బిజెపి ఆగడాలను అరికట్టాలంటే బిజెపిని చిత్తుచిత్తుగా ఓడిస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. లౌకిక అభ్యుదయ వాదులు హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాలు స్వాతంత్రం తెచ్చుకున్నామో బిజెపి ఆ లక్ష్యాన్ని తుంగలో తొక్కాలని చూస్తుందని అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి చేసింది ఏమిటని వారు ప్రశ్నించారు. కరీంనగర్లో ఒక చిన్న పరిశ్రమ కూడా తీసుకురాని అసమర్థుడు సంజయ్ అని అన్నారు. విద్యాపరంగా నవోదయ పాఠశాలలు, సైనిక్ స్కూలు కూడా తెలియని నిస్సహస్థితిలో సంజయ్ ఉండడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం అన్నారు. ఇలాంటి వ్యక్తులు గెలవడం వల్ల ప్రయోజనం ఏముంటుందని వారు ప్రశ్నించారు. ఈనెల 20వ తేదీన వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మతతత్వ బిజెపిని ఓడించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసేందుకు జిల్లాస్థాయి సదస్సును కరీంనగర్లో ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఈ సమావేశంలో గుడికందుల సత్యం, పైడిపల్లి రాజు, పిట్టల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల దుష్ప్రచారంపై ఫిర్యాదు

తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్: కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో బీజేపీ నేతలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న విషయమై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నేతృత్వంలోని ఒక బృందం కరీంనగర్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఇటీవల ప్రజా తీర్పుతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీపై ఉదేశపూర్వకంగా కొంతమంది బీజేపీ నేతలు ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు రాష్ట్రంలోని పట్టణాలలో, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కరపత్రాలను ముద్రించారని పేర్కొన్నారు. ముఖ్యంగా కరీంనగర్ పట్టణంలో బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా కొంతమంది మార్వాడీ వ్యాపారులు తమ వద్దకు వస్తున్న వినియోగదారులకు ఈ కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం అందిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలలో ఇప్పటికే 4 గ్యారంటీలను అమలుపరుచగా, ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకొని మిగతా 2 గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ చట్టానికి లోబడి ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడం లేదని, బీజేపీ శ్రేణులు ఈ విధంగా ప్రచారం చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని, కావున ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ఈ విధంగా బిజెపి శ్రేణులు చేస్తున్న దుష్ప్రచారం పై, వారికి సహకరిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారికి రాసిన ఫిర్యాదు లేఖను కలెక్టరేట్ లోని ఎన్నికల అధికారికి అందజేశారు.

బీజేపీ మేనిఫెస్టోతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు

జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్

తెలంగాణ క్యాపిటల్, చిగురుమామిడి: బీజేపీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోతో దేశ ప్రజలకు కొత్తగా ఒరిగేదేమీ లేదని కాంగ్రెస్ పార్టీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ఎద్దేవా చేశారు. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిందని, సామాన్య, నిరుపేద కుటుంబాలకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి యువతకు మొండి చేయి చూపిందన్నారు. పీఎం గ్రామీణ ఆవాస్ యోజన కింద నిరుపేదలకు ఒక్క పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టలేకపోయిందన్నారు. నోట్ల రద్దుతో నల్లధనాన్ని వెలికి తీస్తామని సంపన్న కుటుంబాలకు వైట్ మనీగా మార్చుకునే అవకాశమిచ్చిందన్నారు. జన ధన్ పేర నిరుపేద కుటుంబాలకు బ్యాంకు ఖాతలు తెరిపించి ఆర్థిక సాధికారత కల్పిస్తామన్న మాటలు భూటకమేనన్నారు. దేశ సంపాదనంతా ఆదానికి, అంబానికి దోచిపెట్టింది. మతం పేరుతో యువత భవిష్యత్తులో విషం చిమ్ముతుందన్నారు. ఒకవైపు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్న బిజెపి పార్టీ అంబేద్కర్ జయంతి రోజే మెనిఫెస్టోను విడుదల చేయడం ఆ మహనీయున్ని అవమాన పరిచడమేనన్నారు. దేశం కోసం ధర్మం కోసం అంటూ, రాముని పేరు చెప్పి మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. ప్రజలు. మోడీ మాయ మాటలను నమ్మబోరని, మళ్ళీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. దేశానికి ప్రత్యామ్నయం కాంగ్రెస్ పార్టీయేనని, కేంద్రములో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

ధర్మ రక్షణ పోరాటాన్ని కొనసాగించండి

శృంగేరి పీఠాధిపతిని దర్శించుకున్న బండి సంజయ్

తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ శృంగేరి పీఠాధిపతులు విధుశేఖర భారతి స్వామిని సోమవారం దర్శించుకున్నారు. శృంగేరి పూర్వపీఠాధిపతులు భారతీ తీర్ధ మహాస్వామిజీ 74వ వర్ధంతి సందర్భంగా శృంగేరి విచ్చేసిన బండి సంజయ్ ప్రస్తుత పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంజయ్ ను ఆశీర్వదించిన భారతి స్వామి వారు ధర్మ రక్షణ కోసం సంజయ్ చేస్తున్న పోరాటాలను అభినందించారు. ‘ధర్మాన్ని వీడొద్దు.. ధర్మరక్షణను కొనసాగించండి. ధర్మ పరిరక్షణ, గోసంరక్షణ కోసం సమాజాన్ని సంఘటితం చేయడంలో ముందుండి పోరాడండి’ అంటూ ఆశ్వీర్వదించారు. బండి సంజయ్ తోపాటు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కూడా స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com

మహనీయుల జయంతోత్సవ సభకు ఏర్పాట్లు

తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో ఈనెల 25న మహనీయుల జయంతోత్సవ సభను ఏర్పాటు చేయనున్నట్టు కార్యక్రమ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు హాజరవుతారని నిర్వాహకులు పేర్కొన్నారు. జగ్జీవన్ రావు, జ్యోతిబాపూలే ,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ల ,జయంతి ఉత్సవాలు ఏప్రిల్ మాసంలోనే జరుగుతాయి కాబట్టి సభ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కర్షకులు, కార్మికులు రాజకీయాలకతీతంగా ప్రజలు నాయకులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘాల ఆర్గనైజింగ్ సెక్రటరీ సావనపల్లి రాకేష్ ,రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంగం కార్యదర్శి గన్నేరం నర్సయ్య ,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు పసుల బాలరాజ్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్, సామ నర్సింహారెడ్డి ,ఏనుగుల లింగన్న పటేల్, సావనపల్లి శంకర్, ప్రభాకర్, గరిగే రవి, కాసుపాక రాములు, గడ్డం సింహాద్రి, మచ్చ ప్రభాకర్ ,గడ్డం తిరుపతి ,మచ్చ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు కోసం రూ.5 వేల వితరణ

తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం 1 లో విద్యుత్తు సౌకర్యం లేక చిన్నారులు, అంగన్వాడీ టీచర్, ఆయాలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ గొడిసెల జితేందర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా 5000 రూపాయల విలువైన విద్యుత్ సామాగ్రి తెప్పించి అంగన్వాడీ కేంద్రంలో వైర్ ఫిట్టింగ్ ,ఫ్యాన్ ,ట్యూబ్ లైట్లు ,ఏర్పాటు చేశారు . సమస్య తెలుపగానే స్పందించి సహాయం చేసిన జితేందర్ గౌడ్ కు అంగన్వాడి కేంద్ర టీచర్ కళ్యాణి, ఆయా మమత, పిల్లల తల్లిదండ్రులు, అభినందనలు తెలియజేశారు.

గుట్ట పైకి చేరిన ఉత్సవమూర్తుల విగ్రహాలు

తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి: బెజ్జంకిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్ట పైకి స్వామివారి ఉత్సవ మూర్తుల విగ్రహాలు చేరాయి. సన్నాయి మేళాలతో, మహిళల కోలాటాలతో, గోవింద నామస్మరణలతో గుట్టపైకి ప్రత్యేక పల్లకి ద్వారా ట్రాక్టర్ లో తరలించారు. అనంతరం రాత్రివేళలో ప్రబంధ కాలక్షేపం, తీర్థప్రసాద వినియోగం జరిగింది. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ఆరంభం అయ్యాయి. పెక్కు మంది మహిళలు ఏక రూప దుస్తులు ధరించి డీ జే సౌండ్ లతో మహిళల కొలాటాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ నేపథ్యంలోనే గ్రామంలోని గుడిలో భద్రపరిచిన ఉత్సవ మూర్తుల విగ్రహాలను గుట్టపైనున్న స్వామి వారి చెంతకు సోమవారం సాయంత్రం తీసుకెళ్లడం జరిగింది.

కరీంనగర్‌ను విద్యాహబ్‌గా తీర్చిదిద్దుతా

ప్రశ్నించే గొంతునవుతా..
పార్లమెంటులో గళమెత్తుతా

కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్

తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓట్లేసి తనను గెలిపిస్తే ఐదేళ్లలో కరీంనగర్ ను విద్యాహబ్ గా తీర్చిదిద్దుతానని...ప్రజలు ఐదేళ్లు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతునవుతానని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ 60వ డివిజన్ ప్రజలతో ఓ అపార్ట్ మెంట్ లో సమావేశం నిర్వహించారు. అనంతరం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు, కక్షిదారులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ గారు మాట్లాడుతూ 2014 నుంచి 2019వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు ?వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. కొత్తపల్లి-మనోహరబాద్ రైల్వేలైన్ తీసుకువచ్చానని, మానేరు నదిపై తీగల వంతెన నిర్మాణం, మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్, శాతవాహన యూనివర్సిటీ దగ్గర నైట్ లైట్ నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. టీటీడీ నుంచి రూ.25 కోట్ల నిధులు తెచ్చి పది ఎకరాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదని...ఒక్క గుడి తేలేదు..ఒక్క బడి తేలేదని పేర్కొన్నారు. ఐదేళ్లలో కనీసం బండి సంజయ్ నవోదయ పాఠశాల కూడా తీసుకురాలేకపోయాడని...బండి సంజయ్ కి పదవి మీద ధ్యాస ఉంది కాని...ప్రజల సమస్యలు పరిష్కరించడంలో లేదన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ. రామకృష్ణ రావు, మాజీ పౌరసఫరాలశాఖ కార్పొరేషన్ చైర్మన్ రవిందర్ సింగ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్ వాల రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992